بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 7.00.2020 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

### హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 7.02.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ అన్సారి. వీరు అన్సార్ తెగ ఔస్‌నకు చెందినవారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిరి. వీరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ ద్వారా హజ్రత్ సాద్ బిన్ మఆజ్ కంటే ముందే ఇస్లాంలో చేరిరి. హజ్రత్ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వీరికి సోదరులుగా చేసిరి. కాబ్ బిన్ అష్రఫ్, అబూరాఫి సలామ్ బిన్ అబూ హుఖీఖ్‌ను హతమార్చిన అనుచరులలో వీరు కూడ పాల్గొనిరి. ముస్లిములకు నష్టము కలిగించు ప్రయత్నించే వారిలో వీరిద్దరు కూడ వుండిరి. ఎల్లప్పుడు వీరు ఇదే ప్రయత్నములో వుండే వారు. ఇంతేకాక ముస్లిములపై దాడి చేయించుటకు సైతం వీరు ప్రయత్నించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై కూడ దాడి చేయించుటకు కృషి చేసిరి. వీరిని హతమార్చుటకు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమను ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిరి. కొన్ని యుద్ధముల సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని మదీనాకు తన బదులు నాయకునిగా కూడ నియమించిరి. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ కుమారులు జాఫర్, అబ్దుల్లాహ్, సాద్, అబ్దుర్రహ్మాన్, ఉమర్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా పరిగణింపబడుతారు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ తబూక్ యుద్ధము తప్ప ఇతర యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. తబూక్ యుద్ధము సందర్భమున వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి తీసుకొని మదీనాలో వుండి పోయిరి.

ఇంతకు ముందు ప్రస్తావించినట్లు ఇస్లాం వ్యతిరేకులైన ఇద్దరు దుష్టులను హతమార్చుటలో హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ కూడ పాలు పంచుకొనిరి. దీని కొంత వివరణ హజ్రత్ ఉబాదహ్ బిన్ బషర్ ప్రస్తావనలో తెలిపితిని. అయినను కొన్ని విషయములు సంక్షిప్తముగా తెలుపుతాను. సీరత్ ఖాతమున్నబియ్యీన్ లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు కాబ్ బిన్ అష్రఫ్ హత్య గురించి ఇట్లు వ్రాసిరి. బదర్ యుద్ధము వలన మదీనాలోని యూదుల మనసులో వున్న శత్రుత్వము బహిర్గతమయ్యెను. వారు వ్యతిరేకతలో కూడ రెచ్చిపోయిరి. ఇదే కారణముతో కాబ్ బిన్ అష్రఫ్ హతమార్చు సంఘటన జరిగెను. కాబ్ యూదుడైనను వంశపరంగా యూదుడు కాదు. అతడు అరబ్‌నకు చెందినవాడే. అతని తండ్రి అతి తెలివిగలవాడై అన్ని విధాలా చురుకుగా వుండేవాడు. మదీనాకు వచ్చి బనూ నజీర్‌తో సత్సంబంధములు పెంచుకొనెను. వారికి మిత్రపక్షమయ్యెను. తుదకు అతనికి మంచి పలుకుబడి లభించెను. బనూ నజీర్ తెగ పెద్ద నాయకుడు అబూరాఫి బిన్ అబిల్ హుఖీఖ్ తన కుమార్తెను అతనికిచ్చి వివాహము చేసెను. ఆమెకు కాబ్ జన్మించెను. అతడు పెద్దగైన తర్వాత తన తండ్రిని మించి తెలివి తేటలు సంపాదించెను. తుదకు అరబ్‌లోని యూదులందరు అతనిని తన నాయకుడిగా భావించ సాగిరి. కాని ప్రవర్తనల పరంగా

అతడు అతి నీచుడై యుండెను. రహస్య కుట్రలు పన్నుటలో అతడు సిద్ధ హస్తుడై యుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య పరస్పరం స్నేహము, శాంతి, సంధి, సంయుక్త రక్షణ గురించి కుదిరిన ఒప్పందములో ఇతర యూదులతో కలిసి కాబ్ బిన్ అష్రఫ్ కూడ పాల్గొనెను. కాని లోలోపల కాబ్ మనసులో శత్రుత్వము, ఆగ్రహము మండు చుండెను. అతడు రహస్యముగా ఇస్లాం, ఇస్లాం స్థాపకులకు విరుద్ధముగా కుట్రలు పన్నడం మొదలు పెట్టెను. తుదకు బదర్ యుద్ధము తర్వాత అతడు అతి మోసపూరిత, విషపూరిత వ్యవహారము మొదలు పెట్టెను. కావున ముస్లిములకు ఎంతో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడెను.

బదర్ సందర్భమున ముస్లిములకు ఒక అసాధారణ విజయము లభించి, ఖురైషీల నాయకులు చాలా మంది హతమైనప్పుడు ఈ క్రొత్త ధర్మము చిటికెలో అంమతయ్యేటట్లు లేదని అతనికి అర్థమయ్యెను. అందుకే బదర్ తర్వాత ఇస్లాంను అంతమొందించుటకు, నాశనము చేయుటకు అతడు పూర్తి సన్నాహాలు చేయుటకు సంకల్పించెను.

బదర్ వలన ఇస్లాంకు తాను ఊహించని స్థిరత్వము లభించెనని అతనికి నమ్మకము కలిగినప్పుడు అతడు కోపముతో రగిలిపోయెను. కావున వెంటనే ప్రయాణమునకు ఏర్పాట్లు చేసుకొని అతడు మక్కాకు బయలు దేరెను. అక్కడికి చేరుకొని తన వాక్చాతుర్యంతో, పద్యములతో ఖురైషీల హృదయములలో రగులుతున్న మంటను మరింత రగుల్కొపెను. ముస్లిముల రక్త దాహము వారిలో పుట్టించెను. వారి హృదయములను ప్రతీకార, శత్రుత్వ భావాలతో నింపి వేసెను. కోపము, ఆగ్రహముతో వారు మండుతున్న సమయమున వారిని ఖానా కాబా ఆవరణలోకి తీసుకొని పోయి కాబా పరదాలను వారి చేతిలో పెట్టి ఇస్లాంను, ఇస్లాం స్థాపకులను అంతమొందించ నంత వరకు వారు శాంతించరని వారితో ప్రమాణములు చేయించెను.

అనంతరం ఆ దుష్టుడు ఇతర అరబ్ తెగల వైపు ప్రయాణించి ఒక్కొక్క తెగను సంప్రదించి ముస్లిముల కు వ్యతిరేకంగా రెచ్చగొట్టెను. మదీనాకు తిరిగి వచ్చి ముస్లిం మహిళల గురించి అశ్లీల పద్యములు పాడెను. అనగా రెచ్చగొట్టు పద్యములలో అతి అశ్లీల పద్ధతిలో ముస్లిం స్త్రీల గురించి ప్రస్తావించేవాడు. తుదకు అతడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వంశము నకు చెందిన పవిత్ర స్త్రీలను సైతం తన పద్యములలో అసభ్య ముగా ప్రస్తావించెను. దేశమంతటా వాటిని వినిపించెను. ఇంకా అతడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు కూడ ప్రణాళిక రచించెను. ఏదో ఒక విందు ఏర్పాటు చేసి వారిని ఆహ్వానించి కొందరు యువకుల ద్వారా వారిని హతమార్చుటకు కూడ పన్నాగము పన్నెను. కాని అల్లాహ్ తఆలా కృపానుసార ము సరైన సమయములో ఈ విషయము తెలిసినందున అతడు తన కుట్రలో సఫలము కాలేక పోయెను.

పరిస్థితి ఇంత వరకు దిగజారి కాబ్‌నకు వ్యతిరేకంగా ఒప్పంద ఉల్లంఘన, తిరుగుబాటు, యుద్ధ ప్రేరణ, మోసము, అశ్లీల పదజాలము, హత్యా యత్న కుట్రల నిందలు రుజువైనందున కాబ్ బిన్ అష్రఫ్‌ను తన ఈ దుష్చర్యల వలన హతమార్చవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిరి. అప్పుడు కాబ్ మోసపూరిత కుట్రల వలన మదీనాలో ఏర్పడిన పరిస్థితులు తీవ్రంగా యుండెను. బహిరంగ ప్రకటన ద్వారా అతనిని హత్య చేసినచో మదీనాలో భయంకరమైన అంతర్యుద్ధము ప్రారంభమయ్యే అవకాశముండెను. తద్వారా తీవ్రమైన కర్తపాతము జరగవచ్చును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని విధాలా ప్రయత్నించి, ధర్మబద్ధమైన త్యాగములు సమర్పించి అంతర్జాతీయ రక్తపాతమును నివారించదలచిరి. కావున కాబ్‌ను బహిరంగంగా హతమార్చక ఏదో ఒక సముచితైన

అవకాశము చూసుకొని అతనిని హతమార్చవలెనని వారు ఆదేశించిరి. కనుక వారు ఈ బాధ్యతను ఔస్ తెగకు చెందిన ఒక వినమ్రులైన అనుచరులు ముహమ్మద్ బిన్ ముస్లమకు అప్పగించిరి. ఏ పద్ధతిని అవలంభించినా ఔస్ తెగ నాయకుడు సాద్ బిన్ మఆజ్‌తో చర్చించవలెనని వారికి సూచించిరి. యా రసూలల్లాహ్! మౌనముగా హతమార్చుటకు ఏదో విషయము చెప్పవలసి వుండునని అనగా ఏదో ఒక సాకు వెతికి దాని సహాయముతో కాబ్‌ను ఇంటి నుండి మయటకు తీసుకొచ్చి ఏదో ఒక సురక్షిత ప్రాంతములో హతమార్చవచ్చునని ముహమ్మద్ బిన్ ముస్లమ వేడుకొనిరి. సరే అని వారనిరి. అనంతరం హజ్రత్ సాద్ బిన్ మఆజ్ సలహాతో ముహమ్మద్ బిన్ ముస్లమ అబూనాయిల, ఇంకా ఇద్దరు ముగ్గురు ఇతర అనుచరులతో కలిసి కాబ్ ఇంటికి చేరుకొనిరి. కాబ్‌ను ఇంటి బయటికి పిలిచి అతనితో ఇట్లనిరి. మా నాయకులు అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో దానములు అడుగుతారు, కాని మేము ధనికులము కాము. దయ చేసి మీరు మాకు కొంచెం అప్పు ఇవ్వగలరా? ఈ విషయము విని కాబ్ ఆనందము తో ఎగిరి గంతులేసెను. మీరు అతనితో విసుగు చెంది అతనిని విడిచి పెట్టే రోజులు దూరము లేవని అనెను. ఏది ఏమైనప్పటికి మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించాము. ఆ విషయము అటుంచి మేము వచ్చిన పని అనగా మాకు ఇప్పు ఇస్తవా ఇయ్యవా? అని ముహమ్మద్ బిన్ ముస్లమ బదులిచ్చిరి. సరే. కాని ఏదైనా వస్తువు కుదువ పెట్టమని కాబ్ అనెను. ఏ వస్తువు? అని ముహమమద్ అడిగిరి. తమ స్త్రీలను కుదువ పెట్టమని ఆ దుష్టుడు అనెను. ముహమ్మద్ కోపమును దిగమింగుకొని మీ లాంటి వ్యక్తి వద్ద మా స్త్రీలను ఎలా కుదువ పెట్టగలమని అనిరి. అయితే కుమారులనే పెట్టమని అతడనెను. ఇది కూడ అసాధ్యము. మేము అరబ్ మొత్తం దూషణలను భరించలేము. కాని మీరు దయచేసినచో మేము మా ఆయుధములను కుదువ పెట్టగలమని ముహమ్మద్ బిన్ ముస్లమా బదులిచ్చిరి. కాబ్ ఒప్పుకొనెను. రాత్రి తిరిగి వస్తామని వాగ్దానము చేసి ముహమ్మద్ బిన్ ముస్లమా అతని సహచరులు తిరిగి వెళ్ళిపోయిరి. రాత్రి అయిన తర్వాత ఈ బృందము ఆయుధములు తీసుకొని కాబ్ ఇంటికి చేరుకొనిరి. అతనిని ఇంటి నుండి బయటికి తీసుకొని వచ్చి అతనిని మాటలలో దింపి అతనిని హతమార్చిరి. ముహ్మద్ బిన్ ముస్లమ, వారి అనుచరులు అక్కడి నుండి త్వరగా తిరిగి వచ్చేసి ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వద్దకు చేరుకొని, అతని హత్య సమాచారము తెలిపిరి.

కాబ్ హత్య వార్త వ్యాపించినప్పుడు నగరములో తీవ్ర ఉత్కంఠ పరిస్థితి ఏర్పడెను. యూదులు ఆగ్రహానికి గురైరి. మరుసటి రోజు ఉదయం యూదుల ఒక బృందము ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వద్దకు వచ్చి మా నాయకుడు కాబ్ బిన్ అష్రఫ్ ఈ విధంగా హతమైనాడని ఫిర్యాదు చేసిరి. ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వారి మాటలు విని ఇట్లనిరి. కాబ్ ఎటువంటి నేరములకు పాల్పడెనో మీకు తెలియదా? అనంతరం సంక్షిప్తముగా అతని ఒప్పంద ఉల్లంఘన, యుద్ధము ప్రేరణ, మోసము, అశ్లీల పద్యములు, హత్యా యత్న కుట్రలు మొదలగు చర్యలను గుర్తు చేసిరి. కావున వారు భయపడి మౌనము పాటించిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. కనీసం ఇక ముందైనా మీరు శాంతి, పరస్పర సహకారముతో వుండండి. శత్రుత్వము, కుట్రలకు పాల్పడకండి. అప్పుడు యూదుల అంగీకారముతో భవిష్యత్తు కొరకు ఒక క్రొత్త ఒప్పందము వ్రాయబడెను. ఈ విధంగా ముస్లిములతో శాంతి, సంధితో వుండుటకు, మోసము, కుట్రలతో దూరముంటామని క్రొత్తగా ఒప్పందము చేసుకొనిరి. కాబ్ నేరస్తుడు కానిచో యూదులు ఎన్నడు ఇంత సులభంగా నూతన ఒప్పందము చేసుకునే వారు కాదు. అతని హత్యపై మౌనము పాటించేవారు కాదు. ఎందుకనగా కాబ్ తన నేరముల శిక్ష అనుభవించెనని వారు

భావించిరి.

కాబ్ బిన్ అష్రఫ్ హత్య గురించి కొందరు పశ్చిమ చరిత్రకారులు చాలా వ్రాసిరి. ఆంహ్రజత్ సల్లల్లా అలైహి వసల్లం పవిత్రతపై దాడి చేయుచు అతని హత్యపై చాలా విమర్శలు చేసిరి. కాని ఇచట గమనించవలసిన విషయమేమనగా ఒకటి ఈ హత్య సరియైనదా ? కాదా? రెండవది ఈ హత్యా పద్ధతి ధర్మ బద్ధమా? కాదా?

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కాబ్ బిన్ అష్రఫ్ ఆంహ్రజత్ సల్లల్లా అలైహి వసల్లంతో శాంతి ఒప్పందము కుదుర్చుకున్న విషయము గుర్తుంచుకోవలెను. ముస్లిముల కు వ్యతిరేకంగా చర్యలకు పాల్పడుట అటుంచితే బయటి శత్రువులకు వ్యితిరేరంగా ముస్లిములకు సహాయము చేస్తామని, ముస్లిములతో స్నేహపూర్వక సత్సంబంధము లు కొనసాగిస్తామని అతడు ఒప్పందము చేసెను. కాని ఈ ఒప్పందమును అతడు విస్మరించి ముస్లిములతోనే కాక అధికార ప్రభుత్వముతో తిరుగుబాటుకు పాల్పడెను. చట్టాలను పాటించే నేటి ఆధునిక దేశములలో తిరుగు బాటు, ఒప్పంద ఉల్లంఘన, ప్రేరేపణ, హత్యా యత్న కుట్రలకు పాల్పడే నేరస్తులకు శిక్షలు విధించడం లేదా?

కాబ్‌ను హతమార్చిన పద్ధతి సరియైనదా? కాదా? అనే ప్రశ్న ఇంకా మిగిలి వున్నది. దీనికి సమాధానముగా హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజి. ఇట్లు వ్రాసిరి. అరబ్‌లో అప్పుడు క్రమబద్ధమైన ఎలాంటి ప్రభుత్వము లేకుండెను. ప్రతి వ్యక్తి, ప్రతి తెగ స్వయంగా స్వతంత్రము కలిగి వుండెను. ఇటువంటి పరిస్థితిలో కాబ్‌నకు వ్యతిరేకంగా వాజ్యము వేసి అధికారి కంగా హత్య శిక్ష విధించుటకు సంప్రదించుటకు ఇక్కడ ఏ న్యాయస్థానముండెను?

యుద్ధములో అబద్ధమాడుట, మోసమునకు పాల్పడుట ధర్మ బద్ధమా? అని కొందరు అడుగుతారు. 'అల్‌హర్‌బు ఖుద్‌అతున్' అనగా యుద్ధము ఒక మోసమ ని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీసులో తెలిపారు. ఫలితముగా యుద్ధములో మోసమునకు పాల్పడుటకు అనుమతించిరని భావించుట సరికాదు. ఎందుకనగా ఈ హదీసు భావము యుద్ధము ఒక మోసమని మాత్రమే. యుద్ధములో మోసము చేయుట కాక యుద్ధము స్వయముగా మోసము చేయునని దీని అర్థము. యుద్ధములో వివిధ ఎత్తుగడలు వేస్తారు. స్వయంగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సార్లు యుద్ధమునకు బయలు దేరునప్పుడు గమ్యమును తెలిపేవారు కాదు. దక్షిణమునకు ప్రయాణించి తర్వాత ఉత్తరమునకు వెళ్ళేవారు. ఎక్కడి నుండి వచ్చారని అడిగితే మదీనా అని చెప్పే బదులు గత విడిదిని చెప్పేవారు. శత్రువును విస్మరణకు గురి చేయుటకు అనుచరులు రణరంగము నుండి వెనుకకు వచ్చి మరల అకస్మాత్తుగా శత్రువులపై దాడి చేసే వారు. ఈ పరిస్థితులన్ని యుద్ధము లో ధర్మబద్ధమని భావించబడెను. కాని అసత్యము, మోసమునకు పాల్పడకూడదని ఇస్లాం గట్టిగా నొక్కి చెప్పెను.

*(Summary: Office Nashr-o-Isha'at, ranslation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |
| ............................................... | ............................................... |